# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 331 | మంగళవారం, 27 జూలై 2025 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com





# బీసీ బిల్లుపై ధర్నా!

ఆగస్ట్ 6న హస్తినకు సీఎం రేవంత్ బృందం

రాష్ట్రపతిని కలిసి బిల్లుల ఆమోదంపై వినతి

బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్

జాప్యంపై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ

రిజర్వేషన్లు తేలాకే స్థానిక సంస్థల

ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం

వెల్లడించిన మంత్రులు

పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులపై చర్యలు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రపతిని వ్యక్తిగతంగా కలసి ఆమోదం పొందేందుకు వచ్చే నెల 5, 6, 7 ఆగస్టు తేదీల్లో ఢిల్లీ పర్యటనకు వెళ్ళాలని తేల్చింది. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రివర్గం వివరాల ప్రకారం, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సమయంలోనే ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించాలని నిర్ణయించుకుంది. ఆగస్టు 5న పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం ద్వారా బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యానికి నిరసన తెలిపేందుకు పార్టీ ఎంపీలు సన్నద్ధం అవుతున్నారు. ఆగస్టు 6న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి "ఛలో ఢిల్లీ" కార్యక్రమం నిర్వహించి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయనున్నారు. తరువాతి రోజు, 7 ఆగస్టు నాడు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో 200 మంది ప్రతినిధులు రాష్ట్రపతిని కలసి బిల్లుల ఆమోదం కోరతారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే బిల్లుతో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే మరో బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలోనే అసెంబ్లీ, కౌన్సిల్‌లో ఆమోదించింది. ఈ రెండు బిల్లులు రాష్ట్రపతి ఆమోదానికి పెండింగ్‌లో ఉండటంతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో అంతరాయం కలుగుతుందని కేబినెట్ ఆందోళన వ్యక్తం చేసింది. హైకోర్టు సూచనల మేరకు ఈ నెలాఖరులోపు రిజర్వేషన్ల మిగతా 2లో..

# పాలన గాలికి.. ప్రగతి కాటికి

గతంలో మద్యం అమ్మకాలపై విమర్శలు

ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం

నాడు ప్రగతి బాట పడితే.. నేడు తాగుబోతుల తెలంగాణగా..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం అంటూ.. మేజర్ పంచాయతీల వరకే పరిమితమైన మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. గతంలో మద్యం అమ్మకాలపై విమర్శలు చేసిన హస్తం పార్టీ, అధికారం దక్కించుకున్న తర్వాత ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్నదని ధ్వజమెత్తారు. నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునేందుకు కుట్ర పన్నుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నాడు కేసీఆర్ పాలనలో పల్లె, పల్లెకు ప్రగతి రథచక్రాలు. ప్రతి చేనుకు నీళ్లు.. ప్రతి చేతికి పని. ఇంటింటికి తాగునీళ్లు.. ఆడబిడ్డలకు తప్పిన ఇబ్బందులు. నాడు ప్రగతిబాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని నిందలు. నేడు పల్లె, పల్లెలో మద్యం మిగతా 2లో..



# రూ.5 కోట్ల విలువైన గంజాయి పట్టివేత



బాటసింగారం ఫ్రూట్ మార్కెట్

ఈగల్ టీమ్ తనిఖీలు

ఒడిశా నుండి మహారాష్ట్రకు

తరలిస్తుండగా స్వాధీనం

35 సంచుల్లో 455

గంజాయి ప్యాకెట్లు సీజ్

02

# పత్తిరైతులకు బిల్లులు విడుదల!

బకాయిలపై మంత్రి తుమ్మల తక్షణ చర్య

గద్వాల జిల్లాలో 50 వేల ఎకరాల పత్తి సాగు

రూ.700 కోట్ల బకాయిలు క్లియర్ చేయాలని ఆదేశాలు

చెల్లింపుల్లో ఆలస్యం చేస్తే కంపెనీలపై చర్యలు

02



# మీనాక్షి నటరాజన్ పాదయాత్ర

ఈనెల 31 నుంచి తెలంగాణలోని

అన్ని నియోజకవర్గాల్లో..

షెడ్యూల్ విడుదల చేసిన

మీనాక్షి నటరాజన్

పరిగి నుంచి పాదయాత్ర షురూ

ప్రతి నియోజకవర్గంలో


8 నుంచి10 కిలోమీటర్లు

వారం రోజుల పాటు

కొనసాగనున్న పాదయాత్రలు



02



# రవాణా శాఖలో ఛార్జీల మోత

లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ టరేట్లలో మార్పులు

ఫిట్నెస్, పర్మిట్ సర్టిఫికెట్లకు కొత్త ధరలు

వాహన యజమానులపై అదనపు భారం

ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు

02

# నెలరోజులైనా.. అందని పరిహారం

సిగాచీ పరిశ్రమ ఘటనలో 54 మంది మరణించారు

బాధితులకు ఇప్పడి ఒక్క రూపాయి ఇవ్వలేదు

ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో చెప్పాలని నిలదీత

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన మిగతా 2లో..



# రాహుల్ కన్వర్టెడ్.. మోడీ కాదు

ప్రధాని మోడీపై కాంగ్రెస్ ఆరోపణలు అసత్యం

కేసీఆర్ కుల సర్వే, బీసీలకు న్యాయం చేయలేదు

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు బీసీలకే

బీసీల సంక్షేమం కోసం బీజేపీ మహాధర్నా సిద్ధం

టీబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

మోడీని కూడా కన్వర్టెడ్ బీసీ అని విమర్శలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి మిగతా 2లో..




# హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జిలు

సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసులను ఆమోదించిన కేంద్రం

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి

త్వరలోనే ప్రమాణం చేయనున్న గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్

02



# పత్తిరైతులకు బిల్లులు విడుదల!

- బకాయిలపై మంత్రి తుమ్మల తక్షణ చర్య
- గద్వాల జిల్లాలో 50 వేల ఎకరాల పత్తి సాగు
- రూ.700 కోట్ల బకాయిలు క్లియర్ చేయాలని ఆదేశాలు
- చెల్లింపుల్లో ఆలస్యం చేస్తే కంపెనీలపై చర్యలు

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. పత్తి విత్తనాలను సరఫరా చేసిన రైతులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించేందుకు సీడ్స్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. గద్వాల జిల్లాలో సుమారు 50 వేల ఎకరాల విస్తీర్ణంలో పత్తి సాగు జరుగుతోందని, రైతులు విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందించినప్పటికీ వారికి ఇప్పటి వరకు చెల్లింపులు జరగలేదని మంత్రి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కృష్ణామోహన్‌రెడ్డి ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. "రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం. రైతులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడడం మా బాధ్యత. కంపెనీలు రైతులకు చెల్లించాల్సిన డబ్బులు నిలుపుకోవడం సరైన చర్య కాదు," అని మంత్రి తుమ్మల హెచ్చరించారు. తన దృష్టికి వచ్చిన సమాచారంప్రకారం,వివిధసీడ్స్‌కంపెనీలుకలిపి రైతులకుసుమారురూ.700కోట్లుబకాయిలుగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఈ మొత్తాన్ని వచ్చే నెలలోగా పూర్తిగా చెల్లించాల్సిందిగా కంపెనీల ప్రతినిధులకు ఆదేశాలు ఇచ్చారు.రైతులకు చెల్లింపులపైనిర్లక్ష్యంకనబరిస్తేసంబంధితకంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల హెచ్చరించారు. "రైతులకు తక్షణ సాయం అందించడంమాధ్యేయం.ఆలస్యంజరిగితేఆర్థిక సమస్యలురైతులపైభారంగామారుతాయి," అని మంత్రిఅన్నారు.




# 'బీసీ బిల్లు'పై ధర్నా!

**మొదటిపేజీ తరువాయి**

ప్రక్రియ పూర్తి చేయాల్సిన అవసరం ఉందని నిర్ణయించింది. మాజీ సీఎం కేసీఆర్ 2018లో పంచాయతీరాజ్ చట్టంలో ప్రవేశపెట్టిన 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్ నిబంధన బీసీ రిజర్వేషన్ల పెంపునకు అడ్డుగా ఉందని కేబినెట్ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో ఆ చట్టాన్ని సవరించేందుకు జూలై 10న కేబినెట్ ఆర్డినెన్స్‌ను ఆమోదించి, జూలై 14న గవర్నర్‌కు పంపింది. ఆ ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి ఆమోదానికి వెళ్ళినట్లు సమాచారం. రవాణా శాఖకు సంబంధించి రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న 15 అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను తొలగించేందుకు కేబినెట్ అంగీకరించింది. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఆధునిక వాహన్ సాఫ్ట్‌వేర్, అడ్వాన్స్డ్ సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ నిర్వహించనున్నారు. అలాగే రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో మైక్రో బ్రూవరీస్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించిన చట్ట సవరణలు త్వరలో చేపట్టనున్నట్లు ప్రకటించింది.

# పాలన గాలికి.. ప్రగతి కాటికి

**మొదటిపేజీ తరువాయి**

దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునే కుట్ర. అన్ని రంగాలలో తెలంగాణ ప్రగతిని దెబ్బతీసి .. ఇప్పుడు తీరిగ్గా ఆదాయం కోసం మద్యం అమ్మకాలను నమ్ముకున్న అసమర్థ కాంగ్రెస్ సర్కార్. ఏడాది క్రితం సగటున ఒక వ్యక్తి మద్యం కోసం చేసే ఖర్చు రూ.897. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సగటున ఒక వ్యక్తి మద్యం మీద చేస్తున్న ఖర్చు రూ.1623కు పెరిగింది. లైసెన్స్ గడువు మూడేళ్లకు పెంచి, ధరఖాస్తు ధర రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయం. నాడు మద్యం అమ్మకాలపై విమర్శలు, నేడు అధికారం దక్కించుకుని ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్న కాంగ్రెస్ సర్కార్. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం. పాలన గాలికి.. ప్రగతి కాటికి' అంటూ కేటీఆ ట్వీట్ చేశారు.

# రాహుల్ కన్వర్టెడ్.. మోడీ కాదు

**మొదటిపేజీ తరువాయి**



పైగా ఉన్నారని, కుల గణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు రాంచందర్ రావు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు. బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.. కానీ బీజేపీ ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు రాంచందర్ రావు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో బీసీల పాత్ర కీలకం.. వారికి అంతేస్థాయిలో ప్రయారిటీ ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# నెలరోజులైనా.. అందని పరిహారం

**మొదటిపేజీ తరువాయి**



ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటున్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార్ఖండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటుంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటుంబీకులు అంటున్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 లక్షలు ఇచ్చి, నెలనెలా వేతనం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు.

'బాధితులకు పరిహారం ఇవ్వాలని సైంటిస్ట్ ఫర్ పీపుల్ స్వచ్ఛంధ సంస్థ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలి. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 'మేం అందరం డిమాండ్ చేస్తే తెల్లారి మెల్లగ సీఎం వచ్చి, మీడియా ముందు ఫోజులు కొట్టిండు. కంపెనీని తిట్టినట్లు బిల్డప్ ఇచ్చి పోయిండు. కోటి ఎవరు ఇస్తారు..? ప్రభుత్వమా, కంపెనీనా..? అని మీడియా అడిగితే ఎవరు ఇస్తే ఏందని ఆ రోజు సీఎం దబాయించిండు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు. అక్కడ మూడు రోజుల్లో ఇస్తే, ఇక్కడ నెల రోజులు గడిచింది. అయినా ఎందుకు ఇవ్వడం లేదు. ఇచ్చిన హామీ మేరకు మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు. తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.


**ఎవరు ఇస్తరు, ఎక్కడ ఇస్తరు?**

అసలు ఎవరు ఇస్తరు, ఎక్కడ ఇస్తరు..? నువ్వు పట్టించుకోవు. కంపెనీ పట్టించుకోదు. కరోనా సమయంలో కేసీఆర్ వలస కార్మికులను పట్టించుకున్నరు. సీఎస్‌కు బాధ్యతలు అప్పగించి కార్మికులను జార్ఖండ్, యూపీ, బీహార్ లాంటి వారి సొంత రాష్ట్రాలకు రైళ్లలో పంపించారు. వలస కార్మికులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు అని వారికి ఎంతో గౌరవం ఇచ్చాడు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం మృతదేహాలను నూనె డబ్బాల్లో ప్యాక్ చేసి ఇచ్చిండు. ఇది రేవంత్ రెడ్డి, ఈ కాంగ్రెస్ దుర్మార్గ, అమానవీయ చరిత్ర. వలస కార్మికుల డెడ్ బాడీలను అగౌరవపరిచావు. ఇంత దారుణం ఎందుకు రేవంత్ రెడ్డి' అని మాజీ మంత్రి ప్రశ్నించారు. 'అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదు. నువ్వు వేసిన కమీటి రిపోర్టు యాడ పోయింది..? నెల రోజులు గడస్తున్నా 54 మంది ప్రాణాలు తీసిన కంపెనీపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. మృతుల్లో తెలంగాణకు చెందిన వారు ఇద్దరు, ఏపీకి చెందిన వారు 9 మంది, మరో 43 మంది యూపీ, బీహార్, జార్ఖండ్ తదితర రాష్ట్రాల వారు ఉన్నారు. ఎవరిదైనా ప్రాణమే. ఎందుకు ఇంత నిర్లక్ష్యం..? చనిపోయిన వారికి కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడ్డ వారికి రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు వెంటనే అందించాలి. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలి. గతంలో ఇలాంటి ప్రమాదమే సంగారెడ్డిలో జరిగితే వారం రోజుల్లో రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా, సర్టిఫికెట్లు ఇంటికి వెళ్లి ఇచ్చినం. నెల గడుస్తున్నది తప్ప ఎప్పుడైనా ఈ ఘటన మీద సమీక్ష చేసావా..? ఢిల్లీకి వెళ్లడం రావడం తప్ప ఏనాడైనా బాధతో ఒక రివ్యూ అయినా చేసావా..? ఎస్ఎల్బీసీ ఘటన జరిగి 150 రోజులు అయినా శవాలు బయటికి రావడంలేదు. వారు చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. సిగాచి ఘటనలో 8 మంది శవాలు ఇవ్వలేదు. బొక్కలు ఇవ్వలేదు. బూడిద ఇవ్వలేదు' అని హరీశ్‌రావు విమర్శించారు. 'ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం. ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో స్పందించడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం. మృతదేహాలు అప్పగించడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం. పరిహారం చెల్లించడంలో రేవంత్ ప్రభుత్వం ఘోర వైఫల్యం. బాధితులను సకాలంలో మంచి ఆసుపత్రులకు చేర్చి ఉంటే ఆరు ప్రాణాలు దక్కేవి. ఆసుపత్రిలో చేరాక సరైన వైద్యం అందక ఆరుగురు చనిపోయారు. ఇప్పటికీ 14 మంది ఆసుపత్రిలో ఉంటే, అందులో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. వారు చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నరు. వారికైనా మంచి వైద్యం అందించు. నీ కుటుంబసభ్యులు ఆసుపత్రిలో ఉంటే ఇట్లనే చూస్తవా..? కాపాడుకోవా..? ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే హెలికాప్టర్లు వేసుకొని వెళ్లారు తప్ప డెడ్ బాడీలు తేలేదు. చేపలు మంచిగుంటయని ఓ మంత్రి చేపల పులుసు తిన్నడు. పెట్టిన డేట్లు మారాయి తప్ప, డెడ్ బాడీలను బయటికి తేలేదు. ఎస్ఎల్బీసీ, సిగాచి ఘటనల్లో ప్రభుత్వ బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే జైళ్లలో పెడతావు. కేసులు పెడతావు. 54 మంది ప్రాణాలు బలితీసుకున్న కంపెనీపై మాత్రం కేసు పెట్టవు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటికైనా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరపున పోరాటం తీవ్రతరం చేస్తాం' మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు.

# రూ.5 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

- బాటసింగరం ఫ్రూట్ మార్కెట్ ఈగల్ టీమ్ తనిఖీలు
- ఒడిశా నుండి మహారాష్ట్రకు తరలిస్తుండగా స్వాధీనం
- 35 సంచుల్లో 455 గంజాయి ప్యాకెట్లు సీజ్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**



గంజాయి పెడ్లర్స్ భరతం పడుతోంది ఈగల్ టీమ్. గంజాయి, డ్రగ్స్ రవాణాకు పాల్పడుతున్న వారి పట్ల ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా హైదరాబాద్ లో ఈగల్ టీమ్ భారీగా గంజాయిని పట్టుకుంది. ఏకంగా రూ. 5 కోట్లు విలువైన 935 కిలోల గంజాయిని సీజ్ చేసింది. బాటసింగరం ఫ్రూట్ మార్కెట్ సమీపంలో ఈగల్ టీమ్ పట్టుకుంది. ఒడిశా నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా పట్టుకుంది. 35 సంచుల్లోని 455 గంజాయి ప్యాకెట్లు సీజ్ చేశారు. తెలంగాణ 2025లో అతి పెద్ద గంజాయి పట్టివేత ఇదే. గంజాయి ముఠాను గుట్టురట్టు చేసింది ఈగల్ టీమ్. ఖమ్మంరాచకొండ నార్కోటిక్ పోలీసుల జాయింట్ ఆపరేషన్. టాటా ఐచ్చర్ వాహనంలో ఫలమండీ ట్రే క్రింద దాచిన గంజాయి.. గంజా రవాణాకు ఎస్కార్ట్ చేసిన టయోటా ఇన్నోవా..మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న ముఠా పట్టుబడింది.. ముఠా సారథి పవార్ కుమార్ బాడు అరెస్ట్ అయ్యాడు.. సమాధాన్ భిస్, వినాయక్ పవార్ అరెస్ట్.. మొత్తం 455 ప్యాకెట్ల గంజా, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# మీనాక్షి నటరాజన్ పాదయాత్ర

- ఈనెల 31 నుంచి తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో..
- షెడ్యూల్ విడుదల చేసిన మీనాక్షి నటరాజన్
- పరిగి నుంచి పాదయాత్ర షురూ
- ప్రతి నియోజకవర్గంలో 8 నుంచి10 కిలోమీటర్లు
- వారం రోజుల పాటు కొనసాగనున్న పాదయాత్రలు

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**



తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగి లో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం ఆంధోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు. ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటుంది. ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.

# హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జిలు

- సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసులను ఆమోదించిన కేంద్రం
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి
- త్వరలోనే ప్రమాణం చేయనున్న గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు కోలీజియం ఇటీవల చేసిన సిఫారసులను ఆమోదిస్తూ, నలుగురు కొత్త జడ్జిల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో హైకోర్టులో న్యాయ వ్యవస్థ మరింత బలపడనుందని న్యాయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ నియామకాలతో గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్ తదితరులు త్వరలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు. సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసుల ఆధారంగా న్యాయవాదుల అనుభవం, నిబద్ధత, న్యాయపరమైన ప్రతిభను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే ఈ ఎంపికలు జరిగాయి. ఇటీవల కేసుల పెరుగుదలతో హైకోర్టులో న్యాయమూర్తుల కొరత సమస్యగా మారింది. ఈ కొత్త నియామకాలు కేసుల విచారణను వేగవంతం చేయడంలో, పెండింగ్ కేసుల క్లియరెన్స్‌లో సహాయపడతాయని న్యాయ నిపుణులు విశ్వసిస్తున్నారు.



# రవాణా శాఖలో ఛార్జీల మోత

- లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ రేట్లలో మార్పులు
- ఫిట్నెస్, పర్మిట్ సర్టిఫికెట్లకు కొత్త ధరలు
- వాహన యజమానులపై అదనపు భారం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ రవాణా శాఖలో సర్వీస్ ఛార్జీలు భారీగా పెరిగి వాహన యజమానులపై అదనపు భారం పడింది. టాక్సేషన్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ సర్టిఫికెట్, పర్మిట్ సర్టిఫికెట్లకు సంబంధించిన ఛార్జీలను గణనీయంగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2017లో చివరిసారిగా సర్వీస్ ఛార్జీలను సవరిస్తే, ఇప్పుడు మళ్లీ పెంపు చేపట్టడం ఇదే మొదటిసారి అని అధికారులు తెలిపారు. కొత్త రేట్ల ప్రకారం, లైసెన్స్ సర్వీస్ ఛార్జీని ₹200కు, మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ సర్వీస్ ఛార్జీని ₹300కు పెంచారు. నాన్‌ట్రాన్స్‌పోర్ట్ లైసెన్స్‌కు కొత్తగా ₹400 వసూలు చేయనున్నారు. వాహన రిజిస్ట్రేషన్ ఫీజులు కూడా పెరిగాయి. టూ వీలర్ల రిజిస్ట్రేషన్‌లో కొనుగోలు ధరపై 0.5% అదనపు ఛార్జీ వసూలు చేయగా, నాన్‌ట్రాన్స్‌పోర్ట్ వాహనాలపై 0.1% పెంపు అమలులోకి వచ్చింది. ఆటో రిజిస్ట్రేషన్ ఫీజు ₹250కు చేరగా, మిగతా వాహనాల రిజిస్ట్రేషన్ ఫీజు ₹500కు పెరిగింది. ఫిట్నెస్ సర్టిఫికెట్ రేట్లు కూడా సవరించబడ్డాయి. త్రీ వీలర్లకు ₹200, మిగతా వాహనాలకు ₹300 వసూలు చేయనున్నారు. అదే విధంగా పర్మిట్ సర్టిఫికెట్ ఫీజులు కూడా పెరిగాయి. త్రీ వీలర్లకు ₹200, మిగతా వాహనాలకు ₹300 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ పెంపుతో రవాణా శాఖలో సేవలు పొందే వారికి అదనపు వ్యయం తప్పదని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహన యజమానులపై ఇప్పటికే ఇంధన ధరలు, ఇన్సూరెన్స్ ఖర్చులు, టోల్ ఫీజులు వంటి భారం ఉండగా, ఇప్పుడు సర్వీస్ ఛార్జీల పెంపు మరింత భారంగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్



**శామీర్‌పేట, జూలై 29(ప్రజా స్వరం) :** సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని 24 గంటలు ఆస్పత్రి లో ప్రజలకు అందుబాటులో ఉండాలని సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్ ఐఎఎస్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిని సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్, జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ నార్మల్ డెలివరీస్ ని ప్రోత్సహించాలని, ఓపి సేవలు పెంచాలని, టీబీ ముక్త్ భారత్ లో భాగంగా స్క్రీనింగ్, ఎక్స్ రే సేవలు అందించాలన్నారు. ఈడిడీ కేసులను ఫాలోఅప్ చేయాలని, ఫీవర్ క్యాంప్స్ పెంచాలని, డెంగ్యు కేసులు ని వారించాలని మెడికల్ ఆఫీసర్ల కు సూచించారు. చిన్న పిల్లలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవలన్నారు. ఆసుపత్రుల లోని జెరియాట్రిక్ వార్డు (వృద్ధుల చికిత్స విభాగం), జిల్లా కేన్సర్ సెంటర్, పిడియాట్రిక్ వార్డు (శిశువైద్య విభాగం), ఔట్ పేషెంట్ వార్డు తదితర విభాగా లను పరిశీలించారు. దివ్యాంగు లకు అందుతున్న చికిత్సను సమీక్షించి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై వివరంగా విచారణ చేశారు. ఆపరేషన్ థి యేటర్లను పరిశీలించి ఆసుప త్రిలో జరుగుతున్న ప్రసవాలు, శస్త్రచికిత్సల (ఆపరేషన్ల) సంఖ్యపై వైద్యుల వద్ద నుండి వివరాలు సేకరించారు. ఫార్మసీ లో ఉన్న మందుల నిల్వలు, వాటి సరఫరా, ఈఔషధి పోర్టల్ పనితీరు గురించి సమీక్షించా రు. అలాగే (ఏబిహెచ్ఏ) కార్డుల పంపిణీ, ల్యాబ్ సదుపాయాల కింద తీసుకున్న శాంపిళ్ల వివరాలు, క్షయవ్యాధి (టిబి) రోగుల చికిత్సకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై కూడా వివరంగా విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఉమాగౌరీ, సంబంధిత మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో రామాయంపేట అభివృద్ధి

## టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు

**రామాయంపేట, ( ప్రజా సర్వం) :** మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో రామా యంపేట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృ ద్ధి చేస్తామని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు అన్నారు. రామాయంపేట ము న్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డ్ రెడ్డి కాలనీలో సోమవారం అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థా పన చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి 18 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కాగా సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో గతంలో శంకుస్థాపన చేసిన పనులను త్వరలోనే ప్రారంభించి పనులు వేగవంతంగా పూర్తి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణం చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి వెడల్పు చేయడమే కాకుండా సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, రామ యంపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభి వృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు పిట్ల ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాడి వెంకటి, సరాఫ్ యాదగిరి, యేనిశెట్టి అశోక్ గుప్తా, పోచమ్మల అశ్విని శ్రీ నివాస్, వినయ్ సాగర్, మాజీ కౌన్సిలర్లు దేమే యాదగిరి, చిలుక గంగాధర్, కాలనీవాసులు కొత్త శ్రీనివాస్, కృష్ణారెడ్డి, ఎల్లం, మెట్టి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# దేవులపల్లి రమేశ్‌కు అక్షర కణిక పురస్కారం



**సిద్దిపేట, ప్రజాస్వరం, జులై 28 :** నంగునూరు మండల కేంద్రానికి చెందిన బీసీ గురుకుల ఎంజేపీ తెలుగు అతిథి ఉపాధ్యాయుడు, దేవులపల్లి రమేశ్ కు అక్షర కణిక పురస్కారం లభించింది. హైదరాబాద్ డి.ఐఎమ్.సి డాన్స్ స్టూడియోలో కణిక సాహిత్య సామాజిక సేవ, విద్యారంగ వేదిక, కణిక ఆత్మీయ కలయిక సందర్భంగా సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను, కణిక వ్యవస్థాపక అధ్యక్షులు కులకర్ణి రమాదేవి,ద్యాసం సేనాధిపతి, కణిక ప్రధాన కార్యదర్శి విజయ కుమారి, పార్ల వేణుగోపాల్ చేతులు మీదుగా కవి,రచయిత దేవులపల్లి రమేశ్ ను అక్షర కణిక పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రచయిత దేవులపల్లి రమేశ్, మాట్లాడుతూ. తన సేవలను గుర్తించి అక్షర కణిక పురస్కారం ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం మనందరి మీద ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కణిక సభ్యులు, సత్యనీలిమ, వరలక్ష్మి, సుధా కొలచన,గిరిజ రాణి, సాయి స్రవంతి జాదవ్, కృష్ణకుమారి, భరద్వారాజ్, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**మెదక్, జూలై 28 (ప్రజా స్వరం) :** బీసీ రిజర్వేషన్ల ఆరాధ్యుడు బిపి మండల్ డే సందర్భంగా ఆగస్టు 7 న గోవా రాష్ట్రంలో అఖిల భారత జాతీయ ఓబీసీ పదవ మహాసభ గోడ పత్రిక, కరపత్రాన్ని మెదక్ జిల్లా కేంద్రం ఐబీ లో బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్ ఆవిష్కరించారు. బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకులు తరలివచ్చి మేమెంతో మాకంతా మన వాటా మనం సాధించుకునే వరకు పోరాటం లో భాగంగా కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం, నాయకులు మామిడి సిద్ధిరాము లు, సప రవి, విప్లవ కుమార్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ

**మెదక్, జూలై 28 (ప్రజా స్వరం) :** మెదక్ జిల్లా కేంద్రం టీఎన్జీవో భవన్ లో నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ కొత్త రేషన్ కార్డుల ను అందజేయనున్నట్లు తెలిపారు. మెదక్ మండ లానికి సంబంధించిన 293, మెదక్ పట్టణానికి సంబంధించిన 757 రేషన్ కార్డులను లబ్ధిదా రులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హాఫీజ్ ఉద్దీన్, మండల అధ్యక్షుడు శంకర్, మాజీ కౌన్సిలర్స్ దయారా లింగం, కొరివి రాములు, కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, మార్గం నాగరాజు, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







# రోడ్లకు మరమ్మత్తులు



**మేడ్చల్,(ప్రజాస్వరం) :**
ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని వివిధ గ్రామాలలోని రోడ్లకు మరమ్మత్తులు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలతో పాటు ఇతర కారణాలతో రోడ్లపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అయితే విషయం గ్రహించిన మున్సిపల్ అధికారులు రోడ్లపై పడ్డ గోతులకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలు మున్సిపల్ కమిషనర్ ను అభినందించారు. ఈ మేరకు కమిషనర్ నిత్యానంద్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని గ్రామాలలో ఏ సమస్య వచ్చినా సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాలలోని సమస్యలను మా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని కమిషనర్ తెలిపారు.



## ఉమానగర్ కాలనీ అధ్యక్షుడిగా వెంకట్ రెడ్డి

**మేడ్చల్ (ప్రజాస్వరం) :**
మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉమానగర్ కాలనీ ఎన్నికలు ఉమా నగర్ కాలనీ లోని కమిటీ హాల్ లో నిర్వహించారు.ఈ ఎన్నికలలో ఉమా నగర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వడ్ల మినేందర్, కోశాధికారుగా వడ్ల పాండురంగం, ఉపాధ్యక్షులుగా పి ప్రదీప్ ఎ. వెంకటేష్ గౌడ్ సి నరేందర్ రెడ్డి, ఎం. చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శులుగా జి శ్రీనివాస్ రెడ్డి, ఎం బాలరాజు, ఎస్ చంద్రారెడ్డి జి సత్యనారాయణ రెడ్డి నియామకమయ్యారు. గౌరవ అధ్యక్షులుగా పి లక్ష్మీనరసింహ, ఏ నవీన్ రెడ్డి, ఎన్ బాల మల్లేష్, ఆర్ కృష్ణ గౌడ్, పి సత్యనారాయణ రెడ్డి, టి శ్రీనివాస్ రెడ్డి నియామకమయ్యారు. సలహాదారులుగా ఎస్. శ్రీరాంరెడ్డి, జి రంగారావు, హనుమంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ముజాహిద్, బిక్షపతి, వై సాయి బాబా, సురేష్,లింగం, సుధాకర్ రావ్, జి శ్రీరామ్, మల్లేష్ నియామకపోయారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకం తో అధ్యక్షుడిగా ఎన్నుకున్న కాలనీ వాసులందరికి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధి కోరకు కృషి చేస్తానన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**శామీర్‌పేట, జూలై 29(ప్రజా స్వరం) :**
ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి అదనపు కలెక్టరు (80) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధూమపానం మానండి.. ఆరోగ్యంగా ఉండండి

## జీనియస్ విద్యార్థుల ర్యాలీ

**శామీర్ పేట జూలై 29(ప్రజా స్వరం) :**
మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జగన్ గూడ జీనియస్ గ్రామర్ హైస్కూల్లో సోమవారం నాడు ధూమపానం చేయడం(పొగాకు వాడడం) ఆరోగ్యానికి హానికరం అంటూ పొగ తాగడం ఒక వ్యసనం, పొగ తాగడం మానండి, మీ జీవితాన్ని కాపాడుకోండి అంటూ విద్యార్థులు నినాదాలతో జగన్ గూడ, సంపన్ బోల్ లో గ్రామంలో ర్యాలీ విద్యార్థులు నిర్వహించారు. ఈ ర్యాలీలో జీనియస్ గ్రామర్ హైస్కూల్ కరస్పాండెంట్ జకముకల కిష్టారెడ్డి ప్రిన్సిపల్ మేడం కల్పనా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఆంటోనీ ఎడ్విన్




ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తులు కూడా ఒక మంచి సందేశాన్ని ఇస్తున్నారు. ఈ ర్యాలీ ద్వారా అని హర్షం వ్యక్తం చేశారు. పొగ తాగడం వల్ల మనిషికి అనేక రకాల క్యాన్సర్లు ముఖ్యంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ మూత్రపిండాల క్యాన్సర్ బారిన పడి ఎంతో మంది చనిపోతున్నారు. పొగాకులో ఉండే నికోటిన్ ఆల్కలాయిడ్ మనుషుల ప్రాణాలు తీస్తుంది అని పొగతాగే వ్యక్తికి ఎదురుగా ఉండే వ్యక్తులయొక్క ఊపిరితిత్తుల్లోకి కూడా ఈ పొగ వెళ్లే ప్రమాదం ఉంది అందువల్ల మీ కుటుంబం యొక్క ఆరోగ్యం మీ చేతిలోనే ఉంది అంటూ పొగ తాగడం వల్ల కలిగే అనర్థాల గురించి జీనియస్ విద్యార్థులు ఈ ర్యాలీ ద్వారా కొంత అవగాహన కల్పించారు.



## తల్లి చెంతకు బాలుడు

**శామీర్‌పేట, జూలై 29 (ప్రజా స్వరం):**
తప్పిపోయిన బాలున్ని శామీర్ పేట పోలీసులు తన తల్లి వద్దకు చేర్చారు. శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో శామీర్ పేట పోలీస్ స్టేషన్ పెట్రోలింగ్ మొబైల్ 1 వాహనము తిరుగుతుండగా మూడుచింతలపల్లి వద్ద సుమారు 10 నుంచి 12 ఏళ్ల బాలుడు కనిపించాడు. ఎక్కడి నుంచి వచ్చాడో ఎలా వచ్చాడో తెలియదని, సరైన వివరాలు తెలపకపోవడంతో పోలీసులు ఆ బాలున్ని శామీర్ పేట పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. శామీర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ఆ బాలునితో మాట్లాడి తన పేరు బన్నీ, తన తల్లి పేరు రేణుకగా తెలుసుకున్నాడు. వెంటనే అన్ని సమీప పోలీస్ స్టేషన్లతో మాట్లాడగా బాలుడు జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెన్నాపూర్‌కు చెందినవాడని గుర్తించారు. అనంతరం బాలుడి తల్లి రేణుక మొబైల్ నెంబర్ సేకరించి, ఆమెతో మాట్లాడగా ఆమె తన బాబు కనిపించక పోవడంతో ఏడుస్తూ ఉందని తెలిపారు. తన దగ్గర ట్రావెలింగ్ ఖర్చులు కూడా లేవని చెప్పిందని, దీనిని గమనించిన ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ కానిస్టేబుల్ నరేశ్‌ను వెంటనే చెన్నాపూర్‌కు పంపి బాలుడిని తల్లికి అప్పగించారు అప్పగించారు. తన బాబును క్షేమంగా తీసుకొచ్చిన శామీర్ పేట పోలీసులకు తల్లి కృతజ్ఞతలు తెలిపింది.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫిర్యాదు

**శామీర్‌పేట, జూలై 29 (ప్రజా స్వరం) :**
మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తంటం రాము, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ కత్తి రమేశ్, శామీర్‌పేట మండల అధ్యక్షుడు బండి శ్రీకర్ రెడ్డి యువజన కార్యకర్తలతో కలిసి, సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పోలీస్ స్టేషన్ సీఐ సిఐ శ్రీనాథ్ స్వీకరించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవాన్ని కించపరిచేలా ఉండటంతో, తగినచర్యలు తీసుకోవాలని యువ కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు.






## శివాలయంలో ప్రత్యేక పూజలు

**శామీర్ పేట, జూలై 28 (ప్రజా స్వరం) :**
శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో శివ కేశవులను ఎంతో నిష్టతో ఆరాధిస్తారు. ఇందులో భాగంగా శ్రావణ సోమవారం పురస్కరించుకొని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలను చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

# నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్



**మేడ్చల్ (ప్రజాస్వరం) :**
మేడ్చల్ పట్టణం లోని లక్ష్మీ గార్డెన్స్‌లో జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025, ఆర్గనైజ్డ్ బై డైనమిక్ ఫోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా అప్రూవ్డ్ బై కరాటే ఇండియా ఆర్గనైజేషన్, ఆధ్వర్యంలో నేషనల్స్ బ్రహ్మాండంగా గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి ఓపెనింగ్ సెరిమణి జ్యోతి ప్రజ్వలనకు చీఫ్ గెస్ట్ గా తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి శ్రీ డా.సి దామోదర్ రాజనర్సింహ గారు హాజరు కావలసి ఉండగా బిజీ షెడ్యూల్ వల్ల రాలేకపోయారు, సాయంత్రం క్లోజింగ్ సేరిమని కి చీఫ్ గెస్ట్ గా శ్రీ డాక్టర్ సుమన్ తల్వార్ . సినీ హీరో, కరాటే లెజెండ్ గారు వచ్చి గెలుపొందిన కరాటే స్టూడెటీ లకు బహుమతులు అందజేశారు 1200 కరాటే స్టూడెంట్స్ మరియు అన్ని జిల్లాల నుంచి మరియు ఇతర రాష్ట్రాల్లో నుంచి సీనియర్స్ హాజరయ్యారు. ప్రెసిడెంట్ మాస్టర్ సిహెచ్ సాయికుమార్, సెక్రటరీ కే సురేష్, కోశాధికారి యు శ్రీనివాస్, చీఫ్ ఆర్గనైజర్స్ టీ జనార్ధన్, పి శ్రీరాములు,( శివ) మాస్టర్స్, ch.ఇంద్రసేన, ఎస్ శంకర్,ఏ రాజు, బి లవ కుమార్, 400 మంది బ్లాక్ బెల్ట్ టీం తో పాటు స్పాన్సర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కనిగిరి లింగం మాజీ పిసిసి సభ్యులు తో చాంప్టన్ షిప్ గ్రాండ్ గా నిర్వహించబడింది.



# ఇలా చేస్తే..

## మీ పిల్లల హ్యాండ్ రైటింగ్ అదిరిపోతది


"మా పిల్లలు బాగా చదువుతారు. కానీ..హ్యాండ్ రైటింగ్ దగ్గరకు వచ్చే సరికి ఇబ్బంది పడతారు". ఇలా చాలా మంది తల్లిదండ్రులు ఇచ్చే కంప్లెయింట్. కొంత మంది పిల్లల చేతి రాత అంత కుదురుగా ఉండదు. ఓ చోట మొదలు పెడితే ఇంకెక్కడో రాస్తుంటారు. వరుస క్రమంలో అసలు రాయలేరు. ఇంకొంత మంది చాలా అందంగా రాస్తారు. అయితే..పేరెంట్స్ వాళ్లతో వీళ్లతో పోల్చడం మానేసి కొన్ని టిప్స్ పాటిస్తే పిల్లల హ్యాండ్ రైటింగ్ మారిపోతుంది. వాళ్లే కుదురుగా రాస్తారు. మరి ఆ చిట్కాలు ఏంటి. వాళ్లతో హ్యాండ్ రైటింగ్ ఎలా ప్రాక్టీస్ చేయించాలో తెలుసుకుందాం.

### హ్యాండ్ రైటింగ్

పిల్లల చేతి రాత బాగుంటేనే ఇప్పుడున్న ఈ రేసులో నెగ్గుకు రాగలుగుతారు. చాలా మంది చదవడం లో షార్ప్ గా ఉంటారు. కానీ హ్యాండ్ రైటింగ్ లో మాత్రం వెనకబడిపోతుంటారు. నిజానికి ఈ చేతిరాతే వాళ్లతోనే వాళ్లపై ఓ ఇంప్రెషన్ పడుతుంది. నిజానికి అదొక్కటే ప్రామాణికం కాకపోయినా.. రాసింది సరిగ్గా అర్థం కాకపోయినా, నీట్ గా అనిపించకపోయినా సరైన విధంగా మార్కులు వేయరు. అంత చదివి, రాసి పిల్లలు చదువులో వెన కబడాల్సి వస్తుంది. చాలా మంది తల్లిదండ్రులు ఈ విషయంలోనే బాధ పడుతుంటారు. పిల్లల హ్యాండ్ రైటింగ్ ఎలా మార్చాలో అని ఇబ్బంది పడతారు. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే పిల్లల హ్యాండ్ రైటింగ్ కుదురుకుంటుంది. ఆ చిట్కాల గురించి వివరంగా చూద్దాం.

### గ్రిప్ ఎలా ఉంది

హ్యాండ్ రైటింగ్ లో మొట్టమొదటగా గమనించాల్సి ఏంటంటే..పిల్లలు పెన్సిల్ ని ఎలా పట్టుకుంటున్నా రు అని. అంటే గ్రిప్ ఎలా ఉందన్నది చెక్ చేయాలి. చాలా మంది పిల్లలు ఎలా పడితే అలా పట్టుకుని రాసేస్తుంటారు. దీని వల్లే చేతిరాత కుదురుగా ఉండదు. అలా కాకుండా సరైన విధంగా పెన్సిల్ ని పట్టుకునేలా ట్రైనింగ్ ఇవ్వాలి. అదెలా అంటే.. చూపుడు వేలు, మధ్య వేలు, బొటన వేలు మధ్యలో సరైన విధంగా పెన్సిల్ ఉండేలా చూడాలి. అంటే ..ఈ మూడు వేళ్లు కరెక్ట్ గా పెన్సిల్ ని పట్టుకునేలా చూడాలి. ఇది అలవాటు కావడానికి కాస్త సమయం పడుతుంది. పిల్లలు కేవలం చూపుడు వేలు, బొటన వేలితోనే పట్టుకుంటారు. అలా కాకుండా మధ్య వేలు సాయం కూడా తీసుకోవాలని చెప్పాలి. రెగ్యు లర్ గా ప్రాక్టీస్ చేయిస్తే అలవాటైపోతుంది.



### చేతులకు పని చెప్పండి

చేతి రాత బాగుండాలంటే హ్యాండ్ మూవ్ మెంట్స్ సరైన విధంగా ఉండాలి. అంటే..చేతులతో చేయగలిగే పనులను పిల్లలతో ఎక్కువగా చేయించాలి. మట్టితో బొమ్మలు తయారు చేయడం, సూదిలో దారం ఎక్కించడం లాంటివి ప్రయత్నించవచ్చు. వీటి వల్ల ఫోకస్ పెరుగుతుం ది. అదే సమయంలో వేళ్ల కదలికల్లోనూ మార్పులు వస్తాయి. బ్రెయిన్ తో లింక్ అవుతూ చేతి వేళ్లు కదులుతాయి. హ్యాండ్ రైటింగ్ లో ఇదే కీలకం. బొమ్మలతో పజిల్స్ సాల్వ్ చేయించడం, ట్వీజర్స్ తో ఫుడ్ ఎలా పట్టుకోవాలో నేర్పించడం లాంటివి చాలా వరకూ తోడ్పడతాయి. వీటి వల్ల హ్యాండ్ స్ట్రెంత్ స్కిల్స్ పెరుగుతాయి.



### ఇలా చేసి చూడండి

పిల్లలు ఓ చోట రాయడం మొదలు పెడితే అది అటూ ఇటూ తిరుగుతూ ఎక్కడో వాక్యం పూర్త వుతుంది. ఇది చూడడానికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. వాక్యాన్ని చక్కగా ఒకే రీతిలో రా యడానికి పిల్లలు ఇబ్బంది పడతారు. అలాం టప్పుడు ఇప్పుడు చెప్పే ఓ చిట్కా పాటించాలి. రూల్డ్ పేపర్స్ వాడడం మంచిది. ఈ బుక్స్ కూడా అందుబాటులో ఉంటాయి. వాటిలోనే ఎక్కువ రోజుల పాటు ప్రాక్టీస్ చేయించాలి. లైన్స్ ఉంటాయి కాబట్టి ఆ గీతల్లోనే రాసే విధంగా పి ల్లలకు ట్రైనింగ్ ఇవ్వాలి. అక్షరాలు ఏ సైజ్ లో రాయాలో వాళ్లకు ఓ క్లారిటీ వస్తుంది. అలా అని పూర్తిగా వీటిపైనే డిపెండ్ అయ్యేలా చూడకూడ దు. క్రమంగా వీటిని మార్చి వైట్ షీట్స్ పై రాసేలా ప్రాక్టీస్ చేయించాలి. ఇలా చేయడం వల్ల చేతిరాత చాలా త్వరగా కుదురుకుంటుంది.

### అక్షరాలతో మొదలు పెట్టి

పిల్లలు ఒకేసారి వాక్యాలు రాసేయాలని ప్రెజర్ పెట్టడం సరి కాదు. ఇలా చేయడం వల్ల స్ట్రెస్ ఎక్కువై సరిగ్గా రాయలేరు. అందుకే..ముందుగా విడివిడిగా అక్షరాలతో మొదలు పెట్టాలి. ఓ అక్షరాన్ని ఎలా రాస్తున్నారో చెక్ చేయాలి. వాటిని బాగా ప్రాక్టీస్ చేయించాలి. ఇలా రోజూ చేస్తే అక్షరాలను గుర్తు పడతారు. ఎలా రాయాలో కూడా వాళ్లకు ఓ క్లారిటీ వస్తుంది. ఆ తరవాత చిన్న చిన్న పదాలు రాయించడం మొదలు పెట్టాలి. పదాలు రాయడం అలవాటయ్యాక అప్పుడు వాక్యాలు రాయించాలి. ఇలా స్టెప్ బై స్టెప్ వాళ్లకి ట్రైనింగ్ ఇస్తూ వెళ్లాలి. దీని వల్ల వారికి జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు చేతిరాత కూడా మెరుగవుతుంది.

### లెటర్ స్పేసింగ్

కొంత మంది పిల్లలు చేతిరాత కుదురుకున్నా పదాల మధ్య స్పేస్ ఇవ్వడం మాత్రం మర్చిపోతూ ఉంటారు. అన్ని పదాలనూ కలిపి రాసేస్తుంటా రు. దీని వల్ల వాక్యం చదవడం ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ విషయంలో పిల్లలకు కచ్చితం గా ట్రైనింగ్ ఇవ్వాలి. పదానికి పదానికి మధ్య గ్యాప్ ఉండేలా చూడాలి. పట్టించుకోకుండా వదిలేస్తే ఎగ్జామ్స్ లో రాయడానికి చాలా ఇబ్బంది పడతారు. అసలు పిల్లలు ఏ పదాలు రాయడంలో ఇబ్బంది పడుతున్నారన్నదీ గుర్తించాలి. సైజ్ సరిగ్గా ఉండడం లేదా, స్పేసింగ్ బాగుండడం లేదా అన్నది చెక్ చేయాలి. అప్పుడే అసలు సమస్య ఎక్కడ ఉందో తెలుస్తుంది. అలవాటుగా మారక ముందే చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దితే చేతిరాత మెరుగ్గా మారుతుంది.

## ఈ జర్నీ నా కెరీర్‌లో ప్రత్యేకం

ప్రముఖ నటీమణి శృతి హాసన్ ప్రస్తుతం రజనీకాంత్ హీరోగా నటించిన 'కూలీ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ డ్రామా ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ మూవీలో టాలీవుడ్ కింగ్ నాగార్జున విలన్ పాత్రలో కనిపించనుండగా, ఉపేంద్ర, అమీర్ ఖాన్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో శృతి హాసన్ బిజీగా పాల్గొంటున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె, తన పాత్రపై ఆసక్తికర విషయాలు వెల్లడించారు.ఓ ఆల్బమ్ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు లోకేష్ కనగరాజ్‌ను కలిసిన శృతి, అప్పుడే 'కూలీ' స్క్రిప్ట్ గురించి విన్నట్లు చెప్పారు. అందులో స్ట్రాంగ్ ఉమెన్ క్యారెక్టర్ గా కనిపించే అవకాశం తనకు చాలా బాగా నచ్చిందని పేర్కొంది. ఆమె ఈ చిత్రంలో సత్యరాజ్ కుమార్తె పాత్ర పోషిస్తోంది. అంతేకాదు 'రజనీకాంత్, నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ లాంటి పెద్ద స్టార్లతో స్క్రీన్ షేర్ చేసుకోడం నాకు ఎంతో గొప్ప అనుభూతినిచ్చింది, ఈ జర్నీ నా కెరీర్‌లో ఓ ప్రత్యేకం. ఇక నాకు సంగీతం అంటే ప్రాణం ,సినిమాల్లో ఓ మ్యూజిషియన్ పాత్ర చేయాలన్నదే నా చిరకాల కోరిక' అని తెలిపింది ఈ ముద్దుగుమ్మ. ఈ కామెంట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. "పాప టేస్ట్ అదిరిపోయిందిగా!" అంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.





## జేమ్స్ కామెరాన్ విజువల్ మాయాజాలం!

జేమ్స్ కామెరాన్ దర్శకత్వంలో అవతార్: ఫైర్ అండ్ యాష్ జులై 25న 'ది ఫెంటాస్టిక్ ఫోర్: ఫస్ట్ స్టెప్స్' సినిమాతో పాటు థియేటర్లలో రిలీజైన ట్రైలర్ తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న అవతార్ టీమ్ హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టించిన విజువల్ వండర్ 'అవతార్' సిరీస్‌లో మూడో భాగం 'అవతార్: ఫైర్ అండ్ యాష్' ట్రైలర్ విడుదలైంది. ఈ ట్రైలర్‌ను జులై 25న 'ది ఫెంటాస్టిక్ ఫోర్: ఫస్ట్ స్టెప్స్' సినిమాతో పాటు థియేటర్లలో ప్రదర్శించారు. పండోరా గ్రహంపై అగ్ని నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం, అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్‌తో ప్రేక్షకులను మరోసారి మాయా లోకంలోకి తీసుకెళ్లనుంది. తాజాగా ఈ ట్రైలర్ ను అవతార్ ఫ్రాంచైజీ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది .ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌లో బ్రిటిష్ నటి ఊనా చాప్లిన్ పోషించిన 'వరంగ్' పాత్రను పరిచయం చేశారు, ఇది నావి తెగలో కీలకమైన పాత్రగా ఉంటుందని తెలుస్తోంది. ట్రైలర్ అగ్ని, బూడిద థీమ్‌ను ప్రతిబింబిస్తూ, సినిమాపై అంచనాలను మరింత పెంచింది. 'అవతార్: ఫైర్ అండ్ యాష్' డిసెంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది.తెలుగుతోసహా బహుళ భాషల్లో ఈ విజువల్ ఫీస్ట్ ప్రేక్షకులను అలరించనుంది. అవతార్ అభిమానులకు ఈ ట్రైలర్ ఒక విజువల్ ట్రీట్‌గా నిలిచి, సినిమాపై ఉత్కంఠను రెట్టింపు చేసింది.

## భయమేస్తుంది!

కింగ్డమ్ సినిమా రిలీజ్ ముందు తాజాగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్లో విజయ్ దేవరకొండ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు జూలై 28 ఇంకా రెండు రోజులే సినిమా రిలీజ్ గా ఉంది. లోపల భయమేస్తుంది అలాగే ఒక సాటిస్ఫాక్షన్ ఉంది. అలాగే ఒక హ్యాపీనెస్ ఉంది. మేము చేసిన సినిమా పట్ల మేమంతా ఒక టీంగా చాలా ఆనందంగా ఉన్నాం. ఈ రోజు కింగ్డమ్ కంటే నేను మీ అందరి గురించి మాట్లాడదామని వచ్చాను అంటూ ఫ్యాన్స్ గురించి ప్రస్తావించారు. మీరు వేరే అబ్బా మీరు నాకు దేవుడు ఇచ్చిన వరం. ఇన్ని వేల మంది అందరి గురించి వచ్చి వేచి చూసి మేము వచ్చినప్పుడు మీ అరుపులు రెస్పాన్స్ మీ ప్రేమ నాకు గుండెల వరకు ఫీల్ అవుతున్నాను. మొన్న తిరుపతి వెళ్ళినప్పుడు ఎక్కడికి వెళ్లినా ఏ సినిమా థియేటర్ కి వెళ్లినా సినిమాలు హిట్ అయినా ఫ్లాప్ అయినా అదే ప్రేమ అదే నమ్మకం. అయితే అది ఎలానో ఎందుకు. మొన్న ఫాన్స్ కలుస్తాను అంటున్నారు అంటే కలుద్దామని సారథి స్టూడియోస్ లో కలిశాను. 2000 మంది వచ్చి కలిసారు. అందులో 1500 మంది లవ్ యు అన్నా లవ్ యు బ్రో లవ్ యు విజ్జు లవ్ యు చిన్ను అని విన్నాను. అందులో 1000 మంది అన్నా మనం కొడుతున్నాం అన్నా మనం కొట్టాలన్నా అన్నా మనం టాప్ లో కూర్చుంటున్నాం అన్నా అన్నారు. ఈ మాటలన్నీ విని నాకు ఎలా అనిపించింది అంటే నన్ను మీ వాడిని చేసేసుకున్నారు. నా సినిమా ఆడాలని మొక్కుకుంటున్నారు ఒక అతను కుంభమేళాలో నా ఫోటో తీసుకువెళ్లి గంగా స్నానం చేయించాడు నీవు ఎవరో నాకు తెలియదు కానీ హిట్ కొట్టిన రోజు నేను కలుస్తాను. మా గురించి గొడవలు పడుతూ ఒక డ్యూటీ లాగా పెట్టుకుని కూర్చున్నారు.



## నడుము అందాల అనసూయ



హాట్ యాంకర్ అనసూయ సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు అందాలను ఆరబోస్తూ ఫొటోలు షేర్ చేస్తూ ఉంటుంది. సమాజంలో జరిగే చాలా విషయాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూనే ఉంటుంది. ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది ఈ భామ. అలాగే ఎప్పటికప్పుడు తన పర్సనల్ విషయాలను కూడా పంచుకుంటూ ఉంటుంది. ఇక తాజాగా మరోసారి తన ఘాటు అందాలను ఆరబోస్తోంది. ఈ సారి చీరలో తన నడుము అందాలను చూపిస్తూ ఊపేసింది. ఇందులో ఘాటుగా తన నడుము అందాలు కనిపించేలా ఫోజులు ఇచ్చింది. ఈ ఫొటోలు చూసిన తర్వాత ఆమె ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో వాటిని వైరల్ చేసేస్తున్నారు. ఈ ఫొటోలకు వందల కొద్దీ కామెంట్లు వస్తున్నారు.

## కూలీ ట్రైలర్ అప్డేట్

సూపర్ స్టార్ రజినీకాంత్, లోకేష్ కనగరాజ్, కాంబోలో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'కూలీ'. ఈ సినిమాలో స్టార్స్ ఉపేంద్ర, ఆమిర్ ఖాన్, నాగార్జున, సాబిన్ షాహిర్, సత్యరాజ్, శృతిహాసన్, పూజా హెగ్డే కీలక పాత్రలో కనిపించబోతున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని కళానిధి మారన్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అవుతోంది. దీంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన చిత్రబృందం.. ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది. అలాగే వరుస అప్డేట్స్ విడుదల చేస్తున్నారు. తాజాగా, మూవీ మేకర్స్ 'కూలీ' నుంచి బిగ్ అప్డేట్ ఇచ్చిన సూపర్ స్టార్ ఫ్యాన్స్ ఎదురుచూపులకు ఎండ్‌కార్డ్ వేశారు. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ ఆగస్టు 2న రాబోతున్నట్లు వెల్లడించి అభిమానుల ఆనందానికి కారణమయ్యారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999